## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.20.12.2018.**

# సమాజ సేవకు అంకితమైన విజయవాడ పోలీసులకు "కృతజ్ఞ" అవార్డులను అందచేసిన ఆక్ట్ ఫైబర్ నెట్ యాజమాన్యం

పోలీసు శాఖ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించి సమాజ సేవకు అంకితమైన పోలీసు సిబ్బందికి గుర్తింపుగా ఆక్ట్ ఫైబర్ నెట్ యాజమాన్యం "కృతజ్ఞ" పేరుతో అవార్డులను విజయవాడలో అందించడం జరిగింది. ది.19.12.2018న నగరంలోని హోటల్ గేట్‌వేలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.డి.తిరుమలరావు ఐపిఎస్ గారు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న 26 మంది పోలీస్ సిబ్బందికి వారి కుటుంబ సమేతంగా ఈ 'కృతజ్ఞ' అవార్డులను అందజేసి ప్రోత్సహించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ...పోలీస్ శాఖలో విధులు నిర్వహించే క్రింది స్థాయి సిబ్బంది పాత్ర సమాజ పౌరసేవలో అత్యంత విలువైనదని, ఇటువంటి వారి సేవలను గుర్తించి కుటుంబ సమేతంగా వారిని సత్కరించి ప్రోత్సహించే వినూత్న సాంప్రదాయంకు శ్రీకారం చుట్టిన ఆక్ట్‌ఫైబర్ నెట్ యాజమాన్యం అభినందనీయులన్నారు. ఇంటర్నెట్ రంగంలో పేరు గాంచిన ఆక్ట్ ఫైబర్ నెట్ సంస్థ దేశ వ్యాప్తంగా సామాజిక భాద్యతలో భాగంగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ఇందులో భాగంగా ఈ తరహా కార్యక్రమాలు నిర్వహించడం మంచి పరిణామమన్నారు.

ఈ సందర్భంగా ఆక్ట్‌ఫైబర్ నెట్ యాజమాన్యం ప్రతినిధులు కలిల్ చుగ్, సునీల్ యజమాన్, సందీప్ గుప్తలు మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా విద్య, వైద్య రంగాల్లో డిజటల్ అక్షరాస్యతకు ప్రాధాన్యత ఇచ్చి వందలాది పాఠశాలల్లో ఉచిత ఇంటర్నెట్ సేవలను, అలాగే పోలీస్ శాఖలో దేశవ్యాప్తంగా ఈ-సర్వేలెన్స్ ప్రాజెక్టలకు, వీడియో కాన్ఫరెన్స్ మరియు అనేక నగరాల్లో ఉచిత ఇంటర్నెట్ సౌకార్యాన్ని అందిచారన్నారు.

అనంతరం యాక్ట్ యాజమాన్యం విజయవాడ పోలీస్ సంక్షేమ నిధికి రూ.2 లక్షల నగదు చెక్కును విరాళంగా పోలీస్ శాఖకు అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తూనికలు మరియు కొలతల శాఖ ఐ.జి శ్రీ దామోదర్ ఐపిఎస్, క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, లా & ఆర్డర్ డిసిపిలు శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, ట్రాఫిక్ డిసిపి శ్రీ రవిశంకర్ రెడ్డి, సి.ఎస్.డబ్ల్యూ. డిసిపి శ్రీమతి ఉదయ రాణి, సి.ఎస్.డబ్ల్యూ ఏడిసిపిలు శ్రీనివాస్, నార్త్‌జోన్ ఏసిపి శ్రావణీ, సౌత్‌జోన్ ఏసిపి శ్రీ రమణమూర్తి మరియు ఆక్ట్ యాజమాన్యం ప్రతినిధులు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సందీప్ గుప్త, వైస్ ప్రెసిడెంట్లు శ్రీ కపిల్ చుగ్, శ్రీ సునీల్ యాజమాన్, ఆపరేషన్ హెడ్ బి.సుబ్బారావు, డిజిఎం శ్రీ రామకృష్ణ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --